క్లుప్తంగా

ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ చౌక్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

వేములవాడ: ఈనెల 31వరకు ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించి 25శాతం రాయితీ పొందాలని పేర్కొం టూ మున్సిపల్ అధికారులు కూడళ్ల వద్ద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ 2020ని ఇం టి స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పిం చిన ఈ అవకాశాన్ని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



భూమిపూజలో పాల్గొన్న నాయకులు, యాదవ సంఘం సభ్యులు

వేములవాడరూరల్: మండలంలోని నూకలమ ర్రిలో సీసీరోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకు లు, యాదవ సంఘం సభ్యులు ఆదివారం భూ మిపూజ నిర్వహించారు. రూ.15 లక్షలు మం జూరుకాగా ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, రోమాల ప్రవీణ్‌కు మార్, యాదవ సంఘం అధ్యక్షుడు పరశు రాములు, పిట్టల వెంకటేశం, సామల్ల రాజు, పాలకుర్తి శంకరయ్య, ఈర్యానాయక్, నాగుల మల్లయ్య, పాత్తూరి నర్సయ్య, రోమాల బక్కయ్య, పొట్ల మధు, గంగుల శ్రీను, శివనక సతీష్, రాజునాయక్, ప్రశాంత్, గణేశ్, సుమిత్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

13 వరకు కంటి వైద్యశిబిరం

ముస్తాబాద్: ముస్తాబాద్ అయ్యప్ప ఆలయం లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ సడిమెల ఎల్లం కోరారు. కల్వకుంట్ల రమాదేవి జ్ఞాపకార్థం డాక్టర్ లక్ష్మణ్ రావు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నా రన్నారు. శంకర నేత్రాలయ మద్రాస్ సిబ్బం దితో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్‌తో శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 13 వరకు వైద్యశిబిరం నిర్వహించను న్నారన్నారు.

ఆలయంలో పూజలు



హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న రైతులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ రోడ్డులో ఉన్న పురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో రైతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి ముడుపుకట్టారు. ఏటా ఈ సీజన్ లో సాగుచేసిన పంటలు రాళ్లవానకు గురికావ ద్దని, తమ పంటలు కాపాడాలని ఆలయంలో పూజలు చేసినట్లు తెలిపారు. వరికోతలు పూర్తయి పంటచేతికి వచ్చిన అనంతరం తిరిగి ఆలయంలో పూజలు చేసి ముడుపు విప్పు తారు. అప్పటి వరకు ముడుపు అలాగే ఉంటుం దని ఆలయ అర్చకులు హన్మండ్లుశర్మ తెలిపారు. కార్యక్రమంలో సద్దిమద్దుల రెడ్డి సం ఘం, రైతుచర్చా మండలి సంఘం సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

ఎల్లారెడ్డిపేట: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా మండ లంలోని రాజన్నపేట నుంచి తంగళ్లపల్లి మండ లకేంద్రం వరకు సత్యసాయి యూత్ ఆధ్వర్యం లో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏప్రి ల్‌లో సాయిబాబా శతజయంతి సందర్భంగా నిర్వహించే పుట్టపర్తి యాత్రలో భాగంగా యూత్ సభ్యులు బైక్ ర్యాలీతీశారు. బైక్ ర్యాలీని మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో యూత్ సభ్యు లు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వ హించారు. అనుబంధ గ్రామమైన శ్రీరాములప ల్లి శివారులోని ఓ పశువుల కొట్టంలో మామిడి పల్లి, నిజామాబాద్ గ్రామాలకు చెందిన 8 మం ది పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడిచేశారు. నలుగురు పారిపోగా నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి రూ.4,400 స్వాధీనం చేసుకు న్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలకు సుస్తీ

- కనీస వసతులు కరువు
- రోగులు, వైద్యసిబ్బంది తిప్పలు
- సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి



ఈ చిత్రంలోని ఆరోగ్య ఉపకేంద్రం పోతుగల్‌లోనిది. రూ.30 లక్షలతో నిర్మించగా 2023 అక్టోబర్ 8న అప్పటి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. ఇప్పటికీ ఈ భవనానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. కేంద్రంలో ఏఎన్ఎం, ఐదుగురు ఆశ కార్యకర్తలు పనిచేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తారు. అయినా విద్యుత్ కనెక్షన్‌తోపాటు నీటివసతి లేదు. వేసవిలో ఉక్కబోతతో వైద్యసి బ్బంది, రోగులు ఇబ్బంది పడాల్సిందే. నీటి వసతి లేక మరుగుదొడ్లు వినియోగించుకునే పరిస్థితి లేదు. అధికారులకు వివరించినా సమస్యను పరిష్కరించడం లేదని సిబ్బంది తెలుపుతున్నారు. ఆకతాయిలు భవనం కిటికీలు పగులగొట్టారు. రాత్రివేళల్లో మందు బాబులకు అడ్డాగా మారింది.

ముస్తాబాద్: మండలంలోని పలు గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల్లో కనీస వసతులు లేక రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ముస్తాబాద్, బం దనకల్, నామాపూర్, గూడెం, ఆవునూర్, పోతు గల్, తెర్లుమద్ది గ్రామాల్లోని పల్లె దవాఖానాల్లో మౌలిక వసతులు లేవు. వెంటనే ఆరోగ్య ఉపకేం ద్రాల్లో వసతులు కల్పించాలని రోగులు, వైద్య సిబ్బంది కోరుతున్నారు.

మండలంలో పల్లె దవాఖానాల పరిస్థితి ఇదీ..

- గూడెంలో రూ.25లక్షలు వెచ్చించి పల్లె దవాఖానను నిర్మించారు. ప్రధాన రహదారిని అను కుని ఉన్న ఈ కేంద్రానికి కనీసం ప్రహరీ నిర్మించ లేదు. దీంతో వీధికుక్కలు, పశువులు దవా ఖానాలోకి వస్తున్నాయి. కాంపౌండ్ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.
- ఆవునూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనం చుట్టూ అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. ఈ పల్లె దవాఖాన చుట్టూ ప్రహరీ లేకపోవడంతో, ఫెన్సింగ్ వేశారు. చుట్టూ మట్టి ఉండడంతో వైద్యసి బ్బంది, రోగులు ఇబ్బంది పడుతున్నారు.
- ముస్తాబాద్‌లో ఆరోగ్య ఉపకేంద్రం పట్టణానికి దూరంగా ఉంది. ఇమ్యూనైజేషన్ రోజు మినహా ఇక్కడికి ప్రజలు వెళ్లేది తక్కువే. కాంపౌండ్ లేదు. పారిశుధ్యం లోపించి, చెత్త వేస్తున్నారు.
- బందనకల్, చీకోడు గ్రామాల్లో ఆరోగ్య ఉపకేం ద్రాల్లోనూ సమస్యలున్నాయి. మరుగుదొడ్లు, నీటి వసతి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. నామా



ప్రహరీ లేని గూడెం పల్లె దవాఖాన

పూర్‌లో అద్దె భవనంలో అరకొర వసతుల మధ్య కొనసాగుతోంది.

ఆరోగ్య సేవలు ఎలా..

ఆరోగ్య ఉపకేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడం తో వైద్యసేవలు ఎలా అందించేదని ఎంఎల్‌హెచ్‌పీ లు, ఏఎన్ఎంలు వాపోతున్నారు. ఉపకేంద్రంలో విద్యుత్, నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. వెంటనే ఆరోగ్య ఉపకేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని రోగులు, వైద్య సిబ్బంది కోరుతున్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి



పోతుగల్ ఆరోగ్యకేంద్రాన్ని నిర్మించినా విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయలేదు. రెండేళ్ల గా రోగులు, సిబ్బంది ఇ బ్బంది పడుతున్నారు. వేస విలో ఉక్కబోతతో అవస్థలు పడుతున్నాం. నీటి వసతి లేదు. భవనంపై వాటర్ ట్యాంక్ ఉన్నా నిరుపయోగంగా ఉంది.

– మాధవి, ఆశ కార్యకర్త, పోతుగల్

వసతులు కల్పించాలి



ఆరోగ్య ఉపకేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి. మరు గుదొడ్లు, మూత్రశాలలు ని ర్మించాలి. ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలు అమ లు చేస్తుంది. కానీ ఆరోగ్య ఉపకేంద్రాల్లో వసతులు కల్పించడంలో అధికారు లు చర్యలు తీసుకోవాలి.

– మామిండ్ల దేవరాజు, ముస్తాబాద్

ప్రతిపాదనలు పంపాం



మండలంలోని సబ్‌సెంటర్ల లో వసతుల కల్పనకు అధికారులకు ప్రతిపాదనలు పంపాం. పోతుగల్ ఉపకేం ద్రానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వా లని సెస్‌ను కోరాం. విద్యుత్, నీటివసతి, మరుగుదొడ్ల వసతులు కల్పించాలని కోరాం.

– వైద్యురాలు గీతాంజలి, వైద్యాధికారి

మహనీయుల ఆశయ సాధనకు కృషిచేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: మహనీయుల ఆశయ సాధనకు కృ షిచేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని కనగర్తిలో వృద్ధులు, వికలాంగుల సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్లూరి సీతా రామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడారు. గొప్ప యోధులు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. యువత మహ నీయుల అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్ర మంలో ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్ వుప్పుల రాజేందర్, సిం గిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, కాంగ్రెస్ అధ్య క్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా కార్యదర్శి సురేందర్‌రావు, మండలశాఖ అధ్యక్షుడు బాలాజీ, వృద్ధులు, వికలాంగుల సంఘం నాయకు లు వుచిడి రాజిరెడ్డి, రావులపెల్లి రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట: కనగర్తిలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఆది శ్రీనివాస్

విగ్రహ ప్రతిష్ఠాపన

కోనరావుపేట: నాగారంలో సోడాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు హాజరయ్యా రు. ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, బీజేపీ జిల్లా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి, షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్య క్షుడు రాగుల రాజిరెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్య క్షుడు పల్లం అన్నపూర్ణ, మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ, నాయకులు బైరగోని సురేశ్, జయ శ్రీ,గొట్టె రామచంద్రం, గోపాడి సురేం దర్ రావు, ఎడ్ల సుధాకర్, జితేందర్, పొన్నం మహే శ్‌మోహన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చందుర్తి: మండలంలోని మల్యాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో రాజగోపురం ప్రతిష్ఠాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ్ జీయర్ స్వామి ఆశీర్వాదం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆయనవెంట మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేకేపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



మాట్లాడుతున్న వంతడ్పుల రాము

సిరిసిల్లటౌన్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో సిరిసిల్ల సహజ వనరులన్నీ కొల్లగొట్టి బీఆర్‌ఎస్ నేతులు రూ. కోట్లు ఆస్తులు సంపాదించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వంతడ్పుల రాము ఆరోపిం చారు. ఆదివారం సిరిసిల్లలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల క్రితం ఆస్తులేని బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు ఎలా శ్రీమంతులయ్యారో తెలపాలన్నారు. కొందరు బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కే.కే. మహేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు మాను కోవాలని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతార న్నారు. నాయకులు భాను, మల్లేశం, కిరణ్, ప్రశాం త్‌గౌడ్, సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీని, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. ఆది వారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు చేసిన వాఖ్యలను ఖండించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, లింగాల భూపతి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, ఉపాధ్యక్షుడు మునిగెల రాజు, బైరినేని రాము, కరుణాకర్, అభిన య్ గౌడ్, అరెపల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

తంగళ్లపల్లి: మండలంలోని నర్సింహులపల్లెలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసి ల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా రైతులు మాట్లాడుతూ రంగనాయక సాగర్ ద్వారా తమ గ్రామ చెరువులోకి నీరు చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ బైరినేని రాము, గ్రామ రైతులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని మొదటి బైపాస్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహి ళకు తీవ్రగాయాలయ్యాయి. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం మాందాపూర్‌కు చెందిన మహే శ్వరి, ఆమె కుమారుడు హరికృష్ణ ద్విచక్రవాహనం పై సిరిసిల్లకు వెళ్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తి అడ్డుగా రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడిపో యారు. హరికృష్ణకు స్వల్పగాయాలు కాగా, మహే శ్వరికి కాలు విరిగి ఆస్పత్రికి తరలించారు.

రాచర్ల తిమ్మాపూర్ శివారులో..

రాచర్ల తిమ్మాపూర్ శివారులో రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో సోమారిపేట తండాకు చెందిన భూక్య రాంసింగ్, హరిలాల్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఇద్దరిని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మర్రిపల్లి ప్రాజెక్టు పనులు చేపట్టాలి

వేములవాడరూరల్: మర్రిపల్లి ప్రాజెక్టు పనులు సోమవారం వరకు ప్రారంభించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈనెల 7న 'ఇసుక కొరతతో నిలిచిన పనులు' అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైం ది. దీనిపై పూర్తిగా విచారణ జరిపి పనులు ప్రారం భించాలని విప్ అధికారులను ఆదేశించారు.



ఇల్లంతకుంట: గాలిపల్లిలో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986–87 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, కమలాకర్, కొమిర లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో ..

ఇరువై ఏళ్లకు కలుసుకున్నారు

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో 2004–05 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు శేఖర్, సత్యనారాయ ణ, గోపాల్‌రెడ్డి, నాగేంద్రం, శ్రీ నివాస్, దత్తా త్రేయ, శ్యామ్‌సుందర్, చంద్రమోహన్, అంజల్ రెడ్డి, మ ధుకర్‌లను సన్మానించారు. పూర్వ విద్యా ర్థులు చెట్టిపల్లి మహేశ్, హరికృష్ణ, జితేందర్‌రెడ్డి, జీవన్, విజయ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఒకరి మృతి



మైసయ్య(ఫైల్)

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన పుల్లూరి మైస య్య (69) ఆదివారం గుండెపోటుతో మృతిచెందాడు. స్థానిక మండల పరిషత్‌లో అటెండర్‌గా పనిచేసి ఐదేళ్ల క్రితం ఉద్యోగ విరమణ పొందాడు. ఐదేళ్ల క్రితం తన రిటై ర్‌మెంట్ వేడుకకు ఆత్మీయులను ఆహ్వానించేందుకు వెళ్తుం డగా జరిగిన ప్రమాదంలో కాలును కోల్పోయాడు. అప్పటి నుంచి ఇంటికే పరిమితమయ్యాడు. ఈక్రమంలో మానసిక వేదనకు గురయ్యాడు. ఆదివారం గుండెపోటు రావడంతో ప్రాణాలు విడి చాడు. మైసయ్య మృతిపై బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, సింగిల్‌విండో చైర్మన్, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృ ష్ణారెడ్డి, తిమ్మాపూర్ సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి సంతాపం తెలిపారు.



కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు నీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల జరిగిన మాఘ అమావాస్య జాతర సంద ర్భంగా భక్తులకు నీటి వసతి కల్పించేందుకు పలుచోట్ల నల్లాలు ఏర్పాటు చేశారు. ఈ నల్లా లతో ఆలయానికి వచ్చే భక్తులు నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇటీవల అధికారు లు ఆలయంలో ఏర్పాటు చేసిన నల్లాలకు మూతలు పెట్టి మూసివేశారు. దీంతో ఆలయం లో భక్తులకు, శ్రీరామ మాలధారణ భక్తులు నీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. అధికారు లు స్పందించి మూసివేసిన నల్లాలను తిరిగి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : నరేందర్ ఆలయ ఇన్‌చార్జి, మామిడిపల్లి, సెల్‌నెం. : 8008299121

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

నేటినుంచి బ్రహ్మోత్సవాలు

- నాలుగు రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలు
- 12న స్వామివారి కల్యాణం, 14న రథోత్సవం
- ముస్తాబైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం



కొండపై శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం



చందుర్తి: మండలంలోని బండపల్లి లక్ష్మీ వేంకటే శ్వర స్వామి ఆల యం బ్రహ్మోత్స వాలకు ముస్తాబైం ది. సోమవారం నుంచి 14వరకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమ, మం గళవారాల్లో ఉదయం 5 గంటల నుంచి 6గంటల వరకు స్వామివారికి మేలుకొలుపు, నిత్యారాధన, విశ్వక్సేనారాధన, వాసుదేవా పుణ్యాహ వచనము లు, రక్షాబంధనం, మత్స్యంగ్రహణం, అంకురారోప ణ, ధ్వజారోహణం, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠా హోమం, పూర్ణాహుతి, ఆరగింపు, తీర్థప్రసాద విత రణ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ అర్చ కులు కొందుగుల్లా శ్రీకాంతాచార్యులు తెలిపారు.

తరలిరానున్న భక్తులు

12న బుధవారం ఉదయం స్వామివారికి ఉదయం 5గంటల నుంచి 6గంటల వరకు మేలుకొలుపు, 6గంటల నుంచి10 గంటల వరకు శ్రీవారికి అభి షేకాలు, ఉదయం 11.05 గంటలకు స్వామి కల్యా ణమహోత్సవం, సాయంత్రం ధ్వజాకుంభారాధన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శ్రీ కొదంగుల్లా శ్రీకాంతాచార్యు లు తెలిపారు. 14న ఉదయం 10 గంటలకు స్వామి రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. బండపల్లిలో వేంకటేశ్వర స్వామి ఆలయం కొండపై ఉండడంతో భక్తులు మరో తిరుపతిగా భావించి ప్రతి శనివారం భక్తుల తాకిడితో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడుతోం ది. స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టపక్కల గ్రామాల భక్తులే కాకుండా నిజామాబాద్, హైద రాబాద్, కరీంనగర్, మహారాష్ట్ర, మెదక్, పూణె లాం టి పట్టణ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

ఇలా చేరుకోవచ్చు

వేములవాడ పట్టణానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉండే చందుర్తి మండలం బండపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి వెళ్లేమార్గంలో ఉన్న బండపల్లికి ఉదయం 7.30 గంటలకు, ఉదయం 9గంటలకు ఆర్టీసీ బస్సులు ఉండగా, మిగతా సమ యాల్లో కోరుట్ల బస్టాండ్ ప్రాంతం నుంచి బండప ల్లికి వెళ్లేందుకు ఆటోలు ఉంటాయి. ఆటోలో వెళ్లి స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కావచ్చని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

కోనరావుపేట: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. మండలంలోని మరిమడ్లలో ఉపాధి హామీ నిధులు రూ. 4 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సం జయ్ కృషితో జిల్లాలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మిర్యాల్‌కార్ బాలాజీ, పల్లం అన్నపూర్ణ, గోపాడి సురేందర్‌రావు, గొట్టె రామచంద్రం, సురేశ్‌గౌడ్ మాజీ ఎంపీటీసీ రేణుక, నాయకులు కుమ్మరి దిలీప్‌కుమార్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మరిమడ్లలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

గండిని పూడ్చిన రైతులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ శివారులో సింగసముద్రం తూంకు పడిన గండిని ఆయకట్టు రైతులు జేసీబీతో పూడ్చివేశారు. రెండ్రో జుల క్రితం గండిపడి సాగునీరు పెద్దవాగులో పడి వృథాగా పోతున్నాయి. సముద్రంకు గండి పడడం తో రైతులు నీటిపారుదల శాఖ అధికారులకు సమా చారం అందించారు. అయినా అధికారులు స్పందిం చలేదు. వృథాగా పోతున్న నీటిని అరికట్టేందుకు ఆయకట్టు రైతులు సమష్టిగా గండిని పూడ్చివేశారు. ఇక్కడ సముద్రం నీరటిలు, రైతులు విఠల్‌రెడ్డి, రాగుల తిరుపతిరెడ్డి, రేసు రాజయ్య, మస్కూరి దేవయ్య, మేకల శరవింద్, దుర్గయ్య, సత్తయ్య, తదితరులున్నారు.



సింగసముద్రం తూం గండిని జేసీబీతో పూడ్చుతున్న రైతులు